


# కరపత్రం

SINCE 2014

గురువారం మే 15 2025 సంపుటి :0 సంచిక :212 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


# 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్



●ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి
●పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని
●2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి
●సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు

న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధనర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. పేజి 2లో

## నౌకలో 21 మంది పాక్ సిబ్బంది.. ఆ పోర్టులో హైఅలర్ట్!




● ఒడిశాలోని పరదీప్ పోర్టుకు వచ్చిన ఓ నౌకలో 21 మంది పాక్ సిబ్బంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని ఓడరేవుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఒడిశాలోని పరదీప్ పోర్ట్ కు వచ్చిన ఓ షిప్ కలకలం రేపింది. అందులో 21 మంది పాకిస్థాన్ సిబ్బంది ఉన్నట్లు అధికారులు గుర్తించడమే అందుకు కారణం. 2లో

## మన భార్గవాస్త్రం సిద్ధం.. శత్రు డ్రోన్ల దండుకు గండం..!

డ్రోన్ల సమూహాన్ని పక్కాగా ఛేదించే స్వదేశీ కౌంటర్ డ్రోన్ సిస్టమ్ 'భార్గవాస్త్ర'ను విజయవంతంగా పరీక్షించారు.



2లో

# వరంగల్‌లో అందాల అతివల సందడి




2లో

● సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు
● వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన



## సమాచార కమిషనర్ల ప్రమాణం

### అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే14(ఆర్ఎన్ఎ): కొత్తగా నియమితులైన రాష్ట్ర సమాచార కమిషనర్లు బుధవారం ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్లుగా బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్ ప్రమాణస్వీకారం చేసారు. వీరిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

## సిఎంను కలిసిన సందీప్ సుల్తానియా

ఫైనాన్స్ సెక్రటరీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సందీప్ సుల్తానియా మర్యాదపూర్వకంగా కలిసారు. వివిధ హోదాల్లో పనిచేసిన సందీప్ అపార అనుభం గడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్న సందర్భంగా ఆయన ఫైనాన్స్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ ఆయనకు అభినందనలు తెలిపారు.

## కాల్పుల విరమణలో మూడో దేశం మధ్యవర్తిత్వం అనవసరం: ఎంఏ బేబీ

ఉగ్రవాదాన్ని అణచివేయాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.




2లో

హైదరాబాద్: ఉగ్రవాదాన్ని అణచివేయాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారత్-పాక్ కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేయడంపై ఆయన అభ్యంతరం తెలిపారు. భారత్-పాక్‌ల మధ్య మూడో దేశం మధ్యవర్తిత్వం అనవసరమన్నారు. హైదరాబాద్‌లోని ఆ పార్టీ కార్యాలయం ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. ఆపరేషన్ సిందూర్ వివరాలను వెల్లడించాలన్నారు.

# త్వరలోనే 'గ్రూప్స్'

## ఉద్యోగ నియామకాలు: సీఎం రేవంత్‌రెడ్డి

● ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ జలసౌధ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కొలువుల పండుగ కార్యక్రమంలో నీటిపారుదల శాఖలో ఏఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.



2లో

## ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట



ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది.

దిల్లీ: ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. మొయినాబాద్ వద్ద ప్రైవేటు భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారన్న కేసులో ఆయనకు సర్వోన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

మొయినాబాద్ భూ వ్యవహారంలో గతంలో తెలంగాణ హైకోర్టు జీవన్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టేసి, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పును ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ సందర్భంగా.. ఈ వ్యవహారంలో జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు బెయిల్ మంజూరు చేశారని ఆయన తరఫు న్యాయవాది పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం దర్యాప్తునకు పూర్తిగా సహకరించాల్సిందనని స్పష్టం చేసింది. జస్టిస్ పార్థివాలా ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తుది ఉత్తర్వులు ఇచ్చింది. దర్యాప్తునకు సహకరించకపోతే విచారణాధికారులు తగిన చర్యలు తీసుకునే వెసులుబాటును సుప్రీంకోర్టు కల్పించింది. 2లో

## పయ్యావుల కేశవ్ కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపిన బండ్ల శ్రీనివాసరావు



**కరపత్రం ప్రతినిధి మే14, మాచర్ల**

గౌరవనీయులు, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ని పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు బండ్ల శ్రీనివాసరావు కలిసి ఆయనకు తన హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్ కు ఘన సన్మానం..!





**కరపత్రం ప్రతినిధి మే 14, మాచర్ల**

పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ ను పట్టణంలోని పలువురు ప్రముఖులు, ముస్లిం మైనారిటి నాయకులు, అభిమానులు కలసి శు భాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అబ్దుల్ కలాం సేనా సమితి, ఆర్యవైశ్య సంఘం, ముస్లిం మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.

## ఉప్పుతోళ్ళ రామకృష్ణ తో కలిసి అమ్మవారి దర్శనం



**కరపత్రం ప్రతినిధి మే 14, వెల్దుర్తి**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని రచ్చుమల్లపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు గ్రామ టీడీపీ నాయకుడైన ఉప్పుతోళ్ళ రామకృష్ణ తో కలిసి దుర్గి మండలంలోని అడిగొప్పల గ్రామంలో గల నీలంపాటి లక్ష్మీ అమ్మవారి ని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు చైర్మన్ పాటూరు గంగిరెడ్డి కి ఘనంగా సన్మానం



**ఒంటిమిట్ట కరపత్రం ప్రతినిధి న్యూస్ మే 14**

ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు చైర్మన్ ఒంటిమిట్ట బిజెపి మాజీ అధ్యక్షుడుపాటూరు గంగిరెడ్డి కి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో ఘనంగా సన్మానం జరిగింది ఈ సన్మానం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్రమంత్రి సత్య కుమార్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి నా గోతు రమేష్ నాయుడు చేతుల మీదుగా ఈ సన్మానం జరిగింది ఈ సందర్భంగా పాటూరుగంగిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తనకు సన్మానం జరగడం సంతోషకరమన్నారు సోమశిల వెనుక జలాలు నుండి ఒంటిమిట్ట చెరువుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా గతంలో చేసిన పైపులైను పనులు నాసిరకం కారణంగా ఒంటిమిట్ట చెరువుకు నీరు అందడం లేదని ఆరోపించారు ఒంటిమిట్ట చెరువు పైపులైన్ పనులు పునరుద్ధరించడానికి నిధులు మంజూరు చేయాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి పాల్గొన్నారు

# 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

మొదటిపేజీ తరువాయి

బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పుర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమీలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు. కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశిరచింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయమూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రశాంత్ భూషణ్ పోస్టు కోర్టు ధిక్కారమని

## నౌకలో 21 మంది పాక్ సిబ్బంది.. ఆ పోర్టులో హైఅలర్ట్!

మొదటిపేజీ తరువాయి

దీంతో ఆ పోర్టులో భద్రతను పెంచారు. ఆ ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించారు. బుధవారం ఉదయం దక్షిణ కొరియా నుంచి సింగపూర్ మీదుగా ఓ నౌక పరదీప్ పోర్టుకు చేరింది. 'ఎమ్‌టీ సైరెన్ II' పేరుతో ఉన్న ఈ షిప్‌లో మొత్తం 25 మంది సిబ్బంది ఉన్నారు. ఇది ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ కోసం ముడి చమురును తీసుకొచ్చింది. తనిఖీలు చేపట్టగా సిబ్బందిలో 21 మందిని పాకిస్థానీయులుగా గుర్తించారు.

ఉద్రిక్తతలు తగ్గాలంటే భారత్-పాకిస్థాన్ కలిసి డిన్నర్ చేయాలి.. ట్రంప్ నోట మళ్లీ అదే పాట

ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి దీనిగురించి సమాచారం అందడంతో వెంటనే ఒడిశా మెరైన్ పోలీసులు, సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. పోర్టులో భద్రతను మరింత పెంచినట్లు మెరైన్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బబితా దుహేరి తెలిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఓడరేవు ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

ప్రస్తుతం ఈ నౌక పోర్టుకు 20 కి.మీ. దూరంలోని 'పీఎం బెర్త్' వద్ద లంగర్ వేసి ఉంది. ఇందులో 11,350 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ముడి చమురు అన్‌లోడింగ్ పూర్తయ్యే వరకూ 25 మంది సిబ్బంది నౌకను వీడకుండా భద్రతా ఏర్పాట్లుచేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## మన భార్గవాస్త్రం సిద్ధం.. శత్రు డ్రోన్ల దండుకు గండం..!




మొదటిపేజీ తరువాయి

సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో తేలికగా అందుబాటులో ఉంటున్న డ్రోన్లు.. దేశ భద్రతకు సవాళ్లుగా మారుతున్నాయి. మొన్నటికి మొన్న భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో పాక్ మన దేశంపైకి భారీ ఎత్తున డ్రోన్లతో దాడులు చేయగా.. మన దళాలు సమర్థంగా వాటిని అడ్డుకున్నాయి. భవిష్యత్తులోనూ ఇలాంటి ముప్పులు ఎదురైతే డ్రోన్ల సమూహాన్ని నిర్వీర్యం చేసేలా ఓ సరికొత్త వ్యవస్థ సిద్ధమైంది. స్వదేశీ పరిజ్ఞానంతో తక్కువ ఖర్చులోనే కౌంటర్ డ్రోన్ వ్యవస్థ ను 'భార్గవాస్త్ర 'ను అభివృద్ధి చేసింది సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ సంస్థ. తాజాగా ఈ అస్త్రాన్ని విజయవంతంగా పరీక్షించారు.

ఒడిశాలోని గోపాల్‌పుర్‌లో గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో 'భార్గవాస్త్ర' మైక్రో రాకెట్ వ్యవస్థను పరీక్షించగా.. అన్ని లక్ష్యాలను విజయవంతగా ఛేదించినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు వెల్లడించారు. దీనికి మొత్తం మూడు ట్రయల్స్ నిర్వహించారు. రెండు ట్రయల్స్‌లో ఒక్కో రాకెట్ చొప్పున పెట్టి పరీక్షించారు. మూడో దశలో రెండు రాకెట్లను ఒకేసారి 2 సెకన్ల వ్యవధిలో పేల్చి లక్ష్యాన్ని ఛేదించారు.

### డ్రోన్లే కాదు.. మిలిటరీ సిబ్బందినీ పంపించి: భారత్‌పై విషం కక్కిన తుర్కియే!

ఈ 'భార్గవాస్త్ర'ను పూర్తి స్వదేశీ సామర్థ్యంతో అభివృద్ధి చేశారు. 2.5 కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్న శత్రు డ్రోన్లను గుర్తించి ఇది మైక్రో రాకెట్ల సాయంతో నిర్వీర్యం చేయగలదు. ఇందులోని రాడార్ వ్యవస్థ.. గగనతలంలో 6 నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముప్పులను కూడా పసిగట్టగలదు. తొలి లేయర్‌లో అన్‌గైడెడ్ మైక్రో రాకెట్లను పెట్టి.. 20 మీటర్ల పరిధిలో ఉన్న డ్రోన్ల దండును నాశనం చేసేలా దీన్ని రూపొందించారు. ఇక, రెండో లేయర్‌లో గైడెడ్ మైక్రో మిసైల్‌ను ఉంచుతారు. ఇవి లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో గుర్తించి నిర్వీర్యం చేస్తాయి. సముద్రానికి 5000 మీటర్ల ఎత్తులో ఉండే భూభాగాల్లో, కొండల ప్రాంతాల్లోనూ వీటిని సమర్థంగా ఉపయోగించుకోవచ్చని కంపెనీ చెబుతోంది.

## వరంగల్‌లో అందాల అతివల సందడి

మొదటిపేజీ తరువాయి

మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ ఆడారు. ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు.అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## త్వరలోనే 'గ్రూప్స్' ఉద్యోగ నియామకాలు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ జలసౌధ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కొలువుల పండుగ కార్యక్రమంలో నీటిపారుదల శాఖలో ఏఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు."ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టుకుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌ది" అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్పుల విరమణలో మూడో దేశం మధ్యవర్తిత్వం అనవసరం: ఎంఏ బేబీ

మొదటిపేజీ తరువాయి

**ఆపరేషన్ కగార్ ఆపడం శుభపరిణామం: బీవీ రాఘవులు**

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయడం శుభపరిణామమని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని కోరారు.

**ఎన్నికల ముందు రేవంత్‌కు తెలియదా?: జాన్ వెస్లీ**

ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి సీఎం రేవంత్ రెడ్డికి తెలియదా? అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇష్టం వచ్చినట్లు వాగ్దానాలు చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి మాట మార్చుతున్నారన్నారు. హామీలు అమలు చేయకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు.


కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం మే 15 2025

# దేశ రక్షణలో మెట్ పల్లి బిడ్డ

**అంకతి భరత్, జర్నలిస్ట్ మెట్ పల్లి**

**– ఆర్మీ జాయింట్ కమాండర్ అదికారి గా ఆకుల అనంద్**





జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన అకుల అనంద్ ఆర్మీ జాయింట్ కమాండ్ అధికారి గా బుధవారం పదోన్నతి పోందారు.మెట్ పల్లి పటణం కు చెందిన లక్ష్మీ-నర్సయ్య దంపతుల పెద్ద కుమారుడు అయిన ఆకుల ఆనంద్ 2005 వ సంవత్సరంలో ఆర్మీలో చేరి గత 20 సంవత్సరాలలో అంబలా,ఢిల్లీ,జమ్మూకాశ్మీర్, ఝూన్సీ, హర్యానా,చండీగఢ్, లేహ్, లద్దాక్, ఝూన్సీలో వివిధ హొదాలలో పనిచేసి ఈరోజు ఝూన్సీ ఆర్మీ కంటోన్మెంట్ జూనియర్ కమాండ్ అదికారి గా పదోన్నతి పొందటం పట్ల అనంద్ తల్లిదం(డులు, కుటుంబసభ్యుల తో పాటు మెట్ పల్లి ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు.ఆర్మీలో ఉన్నత స్థానం పొందటం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. ఒక సామాన్య రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి కష్టపడి ఈ స్థాయికి రావడం ఎంతో గొప్ప విషయమని ఇలాంటి వారిని చూసి స్థానిక యువకులు ఆదర్శంగా తీసుకుని దేశసేవకు ముందుకు రావాలన్నారు. కుటుంబ విషయానికి వస్తే తల్లిదం(డులు ఆకుల లక్ష్మీ-నర్సయ్య మామూలు రైతు అయినప్పటికీ వారి సంతానాన్ని ఎంతో కష్టపడి చదివించారు.వీరి కూతురు ఆకుల మంజుల గవర్నమెంట్ టీచర్ గా, పెద్ద కుమారుడు ఆనంద్ ఆర్మీ ఆఫీసర్ గా,చిన్న కుమారుడు ఆకుల ప్రవీణ్ అడ్వకేట్ గా పనిచేస్తున్నారు.కష్టపడి పిల్లలను ఈ స్థాయికి తీసుకువచ్చిన వారి తల్లిదండ్రులను పలువురు అభినందించారు.ఆకుల ఆనంద్ భరత మాత బిడ్డగా దేశ సేవ చేస్తుండడం యువతకు స్ఫూర్తి అని మెట్ పల్లి తో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమర జవాన్ కు నివాళులు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

**– నక్సలైట్ల చేతిలో మరణించిన జవాన్ కుటుంబాన్ని పరామర్శించిన మల్లారెడ్డి**
**– జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మేడ్చల్ ఎమ్మెల్యే**





మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ కీ చెందిన గ్రే హౌండ్స్ కానిస్టేబుల్ జవాన్ తిక్క సందీప్ గారు ఈ నెల 8వ తేదీన శుక్రవారం రోజు ములుగులోని "కర్రె గుట్ట": ఛత్తీస్ ఘడ్ బార్డర్ లో నక్సలైట్లు పేల్చిన ల్యాండ్ మైన్ కాల్పుల్లో వీర మరణం పొందారు.ఈ రోజు కీ.శే. శ్రీ తిక్క సందీప్ గారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.వారి కుటుంబ సభ్యులకు అన్నివిధాలా సహాయ సహకారం చేయడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి శ్రీ చామకూర మల్లారెడ్డి గారన్నారు.

# ఏడిఏ కార్యాలయం ఎదుట ఏవో కుటుంబ సభ్యుల నిరసన

**– విధినిర్వహణలో మరణించిన ఏవో ప్రవీణ్ ఫోటోలతో కార్యాలయం ఎదుట పిల్లలతో నిరసన...**

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి:**



తమ కుటుంబానికి అందాల్సిన బెనిఫిట్స్ అందకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ గుండెపోటుతో మరణించిన ధర్పల్లి ఏవో ప్రవీణ్ కుటుంబ సభ్యులు నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని రూరల్ ఏడీఏ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ధర్పల్లి ఏవోగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ గుండెపోటుతో మరణించి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి బెనిఫిట్స్ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంగం ప్రవీణ్ గత సంవత్సరం మే 15 న విధి నిర్వాహణలో చనిపోవడం జరిగిందని, ఆయన ధర్పల్లి మండలం లో మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించారని అన్నారు. ఆయన చనిపోయి సంవత్సరం అవుతున్న ఇప్పటికీ ఆమెకు పెన్షన్ రావడంలేదని, ఈ విషయమై గత అగ్రికల్చర్ ఆఫీసర్ కు వివరించినప్పటికి, గత అగ్రికల్చర్ ఆఫీసర్ రిటర్మెంట్ అయిపోయిన వెంటనే పెన్షన్ పొందుతున్నాడని,ఇప్పుడు ఉన్న రూరల్ ఏడిఏ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, రూరల్ ఏడిఏ, టి ఎస్ జిఐఎస్ ప్రపోజల్ ఫామ్స్ మాయం చేసాడని, ఆ విషయమై వ్యవసాయ శాఖ కార్యానికి వచ్చిన అడిగితే ఏడిఏ నే మా కుటుంబ సభ్యుల పైన న్యూసెన్స్ కేసుని పెట్టారని కన్నీటిపర్వంతమైంది. ప్రవీణ్ కుంటుబ సభ్యులకు సహకరిస్తున్న ఏవో అధికారి పై ఏడిఏ కక్ష సాధింపులు చేశారని, ప్రభుత్వం నుంచి కుటుంబానికి రావలసిన బెనిఫిట్స్ ఎటువంటి అందలేదని,రూరల్ ఏడిఏ సర్వీస్ బుక్ సెటిల్మెంట్ పేపర్లు పూర్తి చేయడానికి డబ్బులు తీసుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా సంగెం ప్రవీణ్ కు ఒక కూతురు, ఒక కుమారుడు చదువుకుంటున్నారని వారిని చదివించడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవీణ్ తల్లిదండ్రులు సైతం ఎలాంటి జీవనాధారం లేదని తెలిపారు.అనంతరం కలెక్టర్ ను కలిసి తమ సమస్యను వివరించారు.న్యూసెన్స్ కేసు ఎంక్వయిరీ ని ఆపి వేయించాడని వారు తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణా అవాస్తవం...

**కరపత్రం ప్రతినిధి బోధన్,మే 14..**



బోధన్, సాలూర మండలాలలోని మంజీరా నది నుండి ఇసుక రవాణా వే బిల్లులతోనే కొనసాగుతుందని, కొన్ని పత్రికలు, చానళ్ళు అక్రమ రవాణా జరుగుతుందని అసత్య ప్రచారాలు చేస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ పేర్కొన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని అంకు టవర్స్ లో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బోధన్ ఉమ్మడి మండలంలో ఇసుక రవాణాతో రాష్ట్ర ప్రభుత్వానికి 3కోట్ల రెవెన్యూ ఆదాయం సమకూరినట్లు తెలిపారు. అసత్య ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 6000 రూపాయలు ఉన్న ఇసుక ధర ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 3500 రూపాయలకే అందిస్తుందన్నారు. పేద ప్రజలకు అందుబాటు ధరలో ఇసుక సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. మంజీరా నది నుండి ఇసుక సరఫరా ఆగిపోతే ఇండ్లు నిర్మించుకునే పేద ప్రజలకు తీవ్ర ఆర్థిక భారమవుతుందని తెలిపారు. ప్రభుత్వ పరంగా ఇసుక రవాణాతో ఎందరో పేద ప్రజలకు ఉపాధి లభిస్తుందన్నారు. పేద ప్రజలు నిర్మించుకునే ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నామని తెలిపారు. అనవసరంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై, స్థానిక కాంగ్రెస్ నాయకులపై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు దాము, ప్రకాష్ పటేల్ తదితరులు ఉన్నారు.

# వెంకటేశ్వర స్వామికి ఎమ్మెల్యే మల్లారెడ్డి పూజలు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**





చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు ఘట్కేసర్ మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ చామకూర మల్లారెడ్డి గారు.వెంకటేశ్వర స్వామి కలియుగ దైవమని, కోరిన కోర్కెలు తీర్చే కరుణామయుడని మల్లారెడ్డి గారన్నారు.తదనంతరం మల్లారెడ్డి స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంలో మల్లారెడ్డి గారు పాల్గొనడం జరిగింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తిరుమల్ నాయక్



**కరపత్రం ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా (మే.14)**

బీబీనగర్ మండల పరిధిలోని జంపల్లి ( గూగుల్ తండా ) గ్రామానికి చెందిన ధరావత్ సూర నాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజున మృతి చెందడం జరిగింది.సూర నాయక్ మృతి చెందడంతో గ్రామస్తులు పలువురు కన్నీరు మున్నీరు అయ్యారు.మృతుని కుటుంబసభ్యులను పరామర్శించిన దేవసోత్ తిరుమల్ నాయక్.వారి కుటుంబానికి రూ.5,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవసోత్ ధర్మానాయక్,మూడవత్ వెంకట నాయక్,ధరావత్ దేవుల నిమ్మ,దేవసూత్ రామ,ధనావత్ భాస్కర్, వెంకటేష్, నరసింహ, పకీర,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ కార్యకర్తలపై కేసు కొట్టివేత.




**కరపత్రం ప్రతినిధి బూర్గంపహాడ్,మే 14.**

విద్యుత్తు చార్జీలు ప్రజల పైన భారాలు మాపొద్దని పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని 2017లో సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దిష్టిబొమ్మని దగ్ధం చేసామని ఆనాడు సిపిఎం పార్టీ నాయకులు పై కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టటం వల్ల ఈరోజు భద్రాచలం కోర్టు కేసు కొట్టేయడం జరిగిందని, ఎన్ని కేసులు పెట్టిన ఎంత ఇబ్బంది పెట్టిన ప్రజల తరఫున నిరంతరం సిపిఎం పార్టీ పోరాడుతుందని ప్రజల తరపున ఉంటుందని, ప్రజలకి అండగా ఉంటామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కేసులో ఉన్న సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, అబిదా, కనకం వెంకటేశ్వర్లు, హుస్సేన్, బత్తుల గోపాలరావు, మల్లి కృష్ణ పాల్గొన్నారు.

# తిక్క సందీప్ కుటుంబసభ్యులను పరామర్శించి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**



ఘట్కేసర్ మున్సిపాలిటీలో గత ఐదు రోజుల క్రితం ఘట్కేసర్ ముద్దుబిడ్డ వీర జవాన్ ములుగు జిల్లా కర్రెగుట్టలో చత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతంలో నక్సలైట్లు పెట్టిన మందు పాత్ర పేలి మరణించిన సిఆర్పిఎఫ్ ఏఆర్ జవాన్ తిక్క సందీప్ కుటుంబాన్ని పరామర్శించడానికి ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ మరియు ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి తో కలిసి బుధవారం రోజున వారి ఇంటికి వెళ్లి వారియోగ క్షేమాలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పి తన వంతు సహాయంగా సొంతంగా రూ.3,00,000/- మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తిక్క సందీప్ తల్లి మరియు సతీమణికి మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అందజేయడం జరిగింది.మల్లారెడ్డి మాట్లాడుతూ తిక్క సందీప్ మరణించడం చాలా బాధగా ఉందని,ఉద్యోగరీత్యా తన బాధ్యత నిర్వర్తించి దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుడు తిక్క సందీప్ అని,అతని లేని లోటు ఆ కుటుంబనికి ఎవరు పూడ్చలేనిది అని ఆయన కుటుంబానికి ఎల్లవేళలా నా సహకారం. ఉంటుందని,వారికి ఏ ఆపద వచ్చిన సహాయం చేయడానికి ముందు ఉంటానని,బిఆర్ఎస్ పార్టీ కూడా అతని కుటుంబానికి అండగా ఉంటుందని,భరోసా ఇచ్చారు.ప్రభుత్వం ప్రకటించినటువంటి ఎక్స్గ్రేషియను త్వరలో వచ్చేటట్టు చూసే బాధ్యత తీసుకుంటానని,ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ సహకార బ్యాంకు డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి,మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్ రావు,మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట రెడ్డి,బండారి అంజనేయులు గౌడ్,షేక్ జహంగీర్,కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి,బేతాళ నర్సింగరావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల సత్యనారాయణ,అబ్దుల్ అజీజ్,అన్ను భయ్,పల్లె విజయ్ గౌడ్,రాధాకృష్ణ రెడ్డి,బిజిలి సదానందం,ఎం ఏ ఖలీల్,రోడ్డ యాదగిరి,సద్దాం,ఎండి నజీర్,అబ్బగోని నాగరాజు గౌడ్,భోగ అర్జున్,డాక్టర్ ములుగురం జంగయ్య,బబ్బురి శ్రీనివాస్ గౌడ్,మందాడి శ్రీనివాస్ రెడ్డి,పోచయ్య ముదిరాజ్,శ్రీరాములు గౌడ్,లక్ష్మయ్య,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఎండి సిరాజ్,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్న సంగారెడ్డి జిల్లా పోలీసులు..

- సుమారు 29 తులాల బంగారం, 47 తులాల వెండి, 4 లక్షలు, నగదు, స్ప్లెండర్ బైక్ స్వాదీనం
- పోలీసుల అదుపులో నలుగురు నిందితులు
- వివరాలు వెల్లడించిన సంగారెడ్డి డియస్పీ సత్యయ్య గౌడ్





**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి:**
సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పగలు, రాత్రి దొంగతనాలు నివారించాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు సంగారెడ్డి డియస్పీ ఆద్వారంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. అయితే ఓ దొంగల ముఠాను పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. ఈ సందర్భంగా డియస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డియస్పీ సత్యయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ బుధవారం ఉదయం 6 గంటల సమయంలో సంగారెడ్డి బైపాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా AP 23 TA 0092 నెంబర్ గల ఆటోలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా వెల్లుతుండగా ఆటొను ఆపే క్రమంలో నలుగురు వ్యక్తులు ఆటొ దిగి పారిపోతుంటే వారిని పోలీసులు వెంబడించి పట్టుకోవడం జరిగిందన్నారు. ఆ నిందితులలో 1) మార్ల యాదగిరి రాజంపేట, 2) మైనర్ బాలుడు,
3) వడ్డెర అనిత రాజంపేట్, 4) తలారి లక్ష్మి ముసలాపూర్. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారని ఆయన తెలిపారు. వీరంతా జల్సాలకు అలవాటు పడి, తప్పుడు మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలని పగలు రెక్కి నిర్వహించి, తాళం వేసిన ఇళ్లను ఎంచుకొని, రాత్రి దొంగతనాలకు పాలు పడుతున్నట్లు పేర్కొన్నారు. నలుగురు నిందితులు కలిసి సంగారెడ్డి జిల్లాలో హత్నూర, సంగారెడ్డి టౌన్ సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలో ఈ సంవత్సరం 6 దొంగతనాలకు పాల్పడినట్లు, గతంలో సంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలైన వికారాబాద్, మోమిన్ పేట్ సైబరాబాద్, నర్సాపూర్ లలో నిందితుడు మార్ల యాదగిరి 35, దొంగతనాలు, మార్ల యాదగిరి మైనర్ నిందితునితో కలిసి12 దొంగతనాలు మొత్తం 53 దొంగతనాలు చేసినట్లు నేరాన్ని నేరాన్ని నిందితులు అంగీకరించినట్లు డి.ఎస్.పి చెప్పారు. నిందితుల వద్ద నుండి 29 తులాల బంగారం, 47 తులాల వెండి, నగదు 4 లక్షలు, ఒక స్ప్లెండర్ బైక్ నెంబర్ టీజీ 15 4822 స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన సంగారెడ్డి రూరల్ సి.ఐ క్రాంతి కుమార్, ఎస్.ఐ రవీందర్, క్రైమ్ సిబ్బంది షాకిర్ నాగరాజు, రాజు, నర్సింలు లను డియస్పీ అభినందించారు.

# దాన సంస్కారాలకు ఆర్థిక సాయం అందించిన మాజీ సర్పంచ్



**కరపత్రం ప్రతినిధి వీణవంక మే 14**
కరీంనగర్ జిల్లా వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల మాధునయ్య అనారోగ్యం తో మరణించగా విషయం తెలిసి లిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శ్రీ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతిపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం మృతుడి కుమార్తె లయ కు 2000 రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు, ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ శ్రీ పోతుల నర్సయ్య వెంట మాజీ వార్డ్ మెంబర్లు అంబాల మదునయ్య చింతల రాజు,రాజయ్య,బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు ఇట్టవెన రాజయ్య,సీనియర్ నాయకుడు పోతుల సురేష్ , అంబాల రాజేష్, సంపత్ మరియు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే14**



ఎక్స్ప్రెస్ రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామగుండం జి తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం...
ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సొన్భద్ర జిల్లా పిపరి గ్రామస్తుడు రామశంకర్ ( 45) సంవత్సరాలు కూలి పనిచేయడానికి చెన్నై కి వెళ్ళుటకు గాను మీర్జాపూర్ రైల్వే స్టేషన్ లో సంఘమిత్ర ఎక్స్ప్రెస్ ను అదే గ్రామానికి చెందిన మోహన్, విజయకుమార్ ల తో కలిసి ఇక్కడని అని తెలిపారు ప్రయాణం చేయుచుండగా మార్గమధ్యలో జమ్మికుంట మండల పరిధిలోని బిజిగిరి షరీఫ్ - జమ్మికుంట రైల్వేస్టేషన్ ల మధ్య సైదాబాద్ గ్రామానికి సమీపంలో అట్టి ట్రైన్ నుండి ప్రమాదావశత్తు జారిపడి మృతి చెందినట్లు వివరించారు. సంఘటన వివరాలను కుటుంబ సభ్యులకు తెలియపరచి, మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించి మార్చారిలో భద్రాచలం అన్నారు. మృతునికి భార్య ముగ్గురు కొడుకులు ఉన్నారని, బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మెరుపు చేసినాము చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విక్రమ్ రావు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటు

- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
- ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నేత విక్రమ్ రావుకు అక్షర నివాళి









**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షులు కె.విక్రమ్ రావు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఫెడరేషన్ కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ.. తెలుగు వారైన విక్రమ్ రావు జర్నలిజంలో దాదాపు నలభై ఏళ్లుగా అనేక హోదాల్లో పని చేసి జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు. ఆయన ఎప్పటికప్పుడు జాతీయ స్థాయిలో వర్కింగ్ జర్నలిస్టుల గొంతుకను బలంగా వినిపించారన్నారు. సామాజిక అంశాలకు సంబంధించిన అనేక సమస్యలను ఆయన బహిర్గతం చేశారన్నారు. ఇంగ్లీష్, హిందీ అన్ని భాషలపై అపారమైన పట్టు కలిగిన కె. విక్రమ్ రావు దేశంలోని ప్రధాన మీడియా సంస్థల్లో పనిచేశారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నాయకుడుగా, అధ్యక్షుడుగా నలభై ఏళ్లు దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమాన్ని విస్తరించి జర్నలిస్టులను జాగృతం చేశారన్నారు. జర్నలిస్టు సమస్యలపై దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న విక్రమరావు మరణం జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. ఆయనకు పలువురు జర్నలిస్టు నేతలు అక్షర నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జర్నలిస్ట్ నాయకులు శంకర్ రెడ్డి, గుండి కిరణ్, సురేష్, సుదర్శన్ రెడ్డి, రాజశేఖర్, సాయిల్ల దీక్షిత్, అక్కి అనిల్ కుమార్, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంతోషిమాత ఉత్సవ విగ్రహ ఊరేగింపు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 14**



జమ్మికుంట పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో కుంబాభిషేక కార్యక్రమంలో భాగంగా అమ్మవారి ఉత్సవం విగ్రహ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో సంతోషిమాతకు అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సంతోషిమాత ఉత్సవ విగ్రహాన్ని పట్టు వస్త్రాలతో అలంకరించారు. వేదమంత్రోచ్చారణ మధ్య అమ్మవారి ఉత్సవ మూర్తిని పూలతో సుందరంగా అలంకరించిన రథంపై ప్రతిష్టించారు. మహిళా భక్తుల కోలాటాల నడుమ పట్టణ పురవీధుల గుండా అమ్మవారి ఉత్సవమూర్తిని ఊరేగించారు. భక్తులు, పట్టణ ప్రజలు అమ్మవారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. ఈ ఈ కార్యక్రమంలో కుంబాభిషేక నిర్వహణ కమిటీ సభ్యులు, దేవాలయ డిస్క్ సభ్యులు అయిత మహేష్, కులాల మల్లికార్జున్, యాద సతీష్, చితురాల భాస్కర్, అయితే మోహన్ భోజనల నిర్వహణ కమిటీ సభ్యులు చిట్టి మల్ల శ్రీమన్, యమ్సన్ సంపత్, లెంకలపల్లి మధు, ఆకినపల్లి మురళి, అల్లూరి శ్రీనివాస్, దేవాలయ యాగాలు, పూజల నిర్వహణ కమిటీ వాసవి వనిత క్లబ్, శ్రీ భవాని భజన మండలి సభ్యులు, అమ్మవారి ఊరేగింపు నిర్వహణ కమిటీ సభ్యులు మంచాల సత్యనారాయణ, గంప సురేందర్, యామిని వెంకన్న, స్వామివారి ఊరేగింపు నిర్వహణ బాధ్యులు మురళి రాజన్న ఐత మల్లికార్జున తో పాటు భక్తులు పాల్గొన్నారు.

# జోరుగా మట్టి అక్రమ రవాణా..
# జేసీబీ, రెండు ట్రాక్టర్ లు పట్టుకొని వదిలేసిన అధికారులు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 14**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం లోని తనుగుల, గంద్రపల్లి గ్రామాల్లో మట్టి మాఫియా పగలు రాత్రి అనే తేడా లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.ఎలాంటి అనుమతి లేకుండా గత వారం క్రితం తనుగుల చాకలి కుంట లో జేసీబీ తో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తుండగా ఇరిగేషన్ అధికారులు జెసిబి రెండు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్కు లష్కర్లు తరలిస్తుండగా పట్టుకున్న వాహనాలను వదిలివేయడంపై అధికారులపై గ్రామస్తులు మండి పడుతున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మట్టి తీయాలంటే ప్రభుత్వానికి రుసుం చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వానికి రుసుం చెల్లించినా కేవలం పని దినాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే మట్టి తరలించాల్సి ఉంటుంది. ఈ





నిబంధనలు పట్టించుకోకుండా మట్టి మాఫియా అర్ధరాత్రి, సెలవు దినాల్లో అక్రమంగా మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**పట్టించుకోని అధికారులు...**

గతం లో మట్టి అక్రమ రవాణా పై సంబంధిత అధికారులకు పిర్యాదు చేస్తే అక్రమార్కులకు సమాచారం చేరవేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అక్రమ రవాణా పై అసలు ఏ శాఖకు అడ్డుకట్ట వేసే అధికారం ఉందనే సందేహం కలుగుతుంది. ఎన్నో మార్లు మట్టి అక్రమ రవాణా పై రెవెన్యూ శాఖకు, ఇరిగేషన్ శాఖకు పోలీస్ శాఖకు



పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఏ శాఖ కూడా సక్రమంగా స్పందించకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

# నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకి కాస్మోటిక్ ఛార్జీలు !

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, మే14**
తెలంగాణలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె రామకృష్ణారావు ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి దేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ( చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని సిఎస్ పేర్కొన్నారు. విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పేట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సరుకుల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఆ మేరకు అధికారులు తగు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ రామకృష్ణారావు సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ డెవలప్మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి ఎ వర్షిణి, సెర్ప్ సీఈఓ దివ్య, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ ఈ శ్రీధర్ పాల్గొన్నారు.